తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# సేయన వసరమె చింతన

రఘువర్మ బసవరాజు

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

తే.గీ||వాడవలె నవలోచన విద్య నేర్వ
రావలయు నాలోచన కావ్య రచన సేయ
సేయ వలెచింత గణితపు చిక్కు దీర్చ
వలయు యోచన నేర్పుగ బండి నడుప

సీ||  సేయన వసరమె చింతన పసిపాప
బోసినవ్వులమది పులకరించ
ఏలనాలోచన ఏడురంగుల వింటి
సొగసులు మనసార జూసి మురియ
తగునె యోచన సేయ తళుకు తారల రేని
వెండి వెన్నెల నోకి మేను మరువ
కావలెనె మది నవలోచనము హిమ
గిరుల నోయగ కాంతి మరులు గొల్ప

తే.గీ||సత్య మరయ నరునకు సాధ్య మగునె
మదిని మెలగుయా లోచన మడ్డు పడిన
సత్వ రమునాలో చనతెర జార విడువ
వీల గునెనిర్మ లుడైనహ మెల్ల విడక

Post your comments on this article